www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 13 ఏప్రిల్ 2025
5
తిరుపతి



ఘనంగా ఆశ వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం సిఐటియు కార్యాలయంలో వార్షికోత్సవ సభ నిర్వహించారు. మోర కవిత అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, గౌరవ అధ్యక్షులు ఆర్.లక్ష్మీ పాల్గొన్నారు. 2006 ఏప్రిల్ 12న ఆశా వర్కర్లుగా 25 రూపాయల గౌరవ వేతనంతో ప్రారంభించి నేటికి పదివేల రూపాయలు తీసుకునే స్థాయికి రావడంలో సిఐటియు అనేక పోరాటాలను చేసిందని వారు వివరించారు. అయినా నేటికీ రాజకీయ వేధింపులు సవాళ్లుగా మారాయన్నారు. ఈ సమావేశంలో ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి లక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఉష, జిల్లా కమిటీ సభ్యులు శాంతి ,అను, శ్రీలత ,రూప సిఐటియు నాయకులు పి.మునిరాజా, సుజాతమ్మ పాల్గొన్నారు.

పాఠశాలల విలీనం.. విద్యావ్యవస్థకు ప్రమాదం..

రేపు ప్రజాప్రదర్శన..అంబేద్కర్ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

గత వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని, ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117, 128 జీవోలను రద్దుచేసి విద్యా వ్యవస్థను గాడిలో పెడతామని నమ్మ బలికిన కూటమి ప్రభుత్వం, తీరా అధికారం చేపట్టాక పాఠశాలల విలీనాలతో విద్యా వ్యవస్థతో ఆడుకుంటూ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తోందని ప్రజాసంఘాల నాయకులు కందారపు మురళి, వందవాసి నాగరాజు అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తిరుపతి జిల్లాలో 1868 పాఠశాలలు ఉన్నాయని, అందులో 900 స్కూళ్లను మూసేయడానికి వ్యూహాత్మకంగా అధికార యంత్రాంగం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల వద్ద నుండి

విలేకరుల సమావేశంలో వి.నాగరాజు, కందారపు మురళి

లోపాయికారిగా తమకు అనుకూలంగా సంతకాలు చేయించుకుంటోందన్నారు. ప్రతి పంచాయతీలో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం అంటూ ఇందులో విలీనం చేయడానికి భారీ కుట్ర చేస్తున్నారన్నారు. స్వయంగా జిల్లా కలెక్టరే అధికారులకు సమాచారాలు పంపుతూ ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఓ పాఠశాలలో 45 మంది విద్యార్థులు ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకొని కొనసాగిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వ పెద్దలు 60కి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలను మూసివేయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ చర్యతో ఎంతోమంది ఉపాధ్యాయులను తొలగించే కుట్ర జరుగుతుందన్నారు. 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మైదానం నుండి ప్రజా ప్రదర్శనగా బస్టాండ్ వరకూ వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇస్తామన్నారు. సమావేశంలో నాయకులు సాయిలక్ష్మి, రవి, మాధవ్, జయచంద్ర, యుగంధర్ పాల్గొన్నారు.

ఎగువగూళూరు స్కూలు మూసేయొద్దని దళితుల వినతి

ఎంపిపి స్కూలు విలీనం చేయొద్దు

ఎంఇఒకు ఎగువగూళూరు దళితుల వినతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

ఎగువగూళూరు ఎంపిపి స్కూలు ఏడు దశాబ్దాలుగా ఉందని, ఆ స్కూలును సిరుగురాజుపాలెం పంచాయతీలోని దిగువగూళూరు ఎంపిపి స్కూల్లో విలీనం చేయాలని నివేదికలు తయారు చేయడాన్ని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఇఒ బి.తిరుమలరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఎగువగూళూరు దళితవాడలోని ఎంపిపి స్కూలును మూసేయరాదని, విద్యార్థుల సంఖ్యను పెంచుకుంటామని పేర్కొన్నారు. స్కూల్లో పిల్లల సంఖ్య పెంచుకుంటే విలీనం చేయబోమని ఎంఇఒ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య, స్కూలు ఛైర్మన్ టి.జాన్సి, వైస్‌ఛైర్మన్ వి.నీలవేణి, బి.విద్య, గ్రామస్తులు సరస్వతి, లక్ష్మి, అంబిక, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో...

'8, 9' స్థానాల్లో 'మనం'

ఫస్టియర్ **71** శాతం
సెకండియర్ **86** శాతం

ప్రజాశక్తి - తిరుపతి

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తిరుపతి జిల్లా71 శాతం ఉత్తీర్ణతతో మొదటి సంవత్సరంలో 9వ స్థానం, రెండో సంవత్సరంలో 86 శాతంతో 8 వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇంటర్ పరీక్షలకు మొదటి, రెండో సంవత్సరం మొత్తం కలిపి 61,727 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 47,898 మంది విద్యార్థులు మాత్రమే 78 శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 31,479 మంది హాజరు కాగా వారిలో 22,403 మంది విద్యార్థులు 71 శాతం ఉత్తీర్ణతతో పాస్ అయినట్లు తెలిపారు. అలాగే రెండో సంవత్సరం పరీక్షకు 28,463 మంది హాజరుకాగా వారిలో 24,581 మంది 86 శాతం ఉత్తీర్ణతతో పాస్ అయినట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఏపీ ఆర్ జె సి లో 94, ఎయిడెడ్ లో 40, కస్తూర్బా బాలికల విద్యాలయంలో 74, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ 89, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆర్ ఐ ఓ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ హైస్కూళ్లలో ఉన్న జూనియర్ కళాశాలల్లో 37 శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో ఏపీఆర్జేసీ కళాశాలలో 98 శాతం, ఎయిడెడ్ కాలేజీల్లో 62, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు 85, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్స్లో 96, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్స్లో 70 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ హైస్కూల్లో నెలకొల్పిన జూనియర్ కళాశాలలో 67శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు

యర్రావారిపాలెం మోడల్ స్కూల్లో...

తిరుపతి పద్మావతి జూనియర్ కళాశాలలో..

'ఒకేదేశం..ఒకే ఎన్నిక..'తో డబ్బు ఆదా

తిరుపతిలో ఎం.వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

దేశం వికసిత్‌భారత్ వైపు నడవాలని, అందుకు ప్రజల సహకారం కావాలని.. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక'గా ఉండాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి తిరుపతికి శనివారం ఉదయం చేరుకున్నారు. కచిప్ ఆడిటోరియంలో మేధావుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్వీయూ మాజీ విసి మురళి అధ్యక్షత వహించారు. 'ఒకే దేశం ..ఒకే ఎన్నిక' ఉండాలని బిజెపి చెప్పడం లేదని, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ, నీతిఅయోగ్, కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా సిఫార్సు చేశాయన్నారు. ఒకేసారి ఎన్నిక జరగడం వల్ల ఖర్చు ఒకేసారి ఉంటుందని, డబ్బు ఆదా అవుతుందని, దేశం అభివృద్ధి వైపు నడుస్తుందని అన్నారు. ఎపి ఎన్నికల్లో బూతులు మాట్లాడిన నేతలందరినీ ప్రజలు ఇంటికి పంపించారని, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన వారిని ఓడించారని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్త చెంగల్రాయులు, ఎస్వీయూలో మాజీ వీసీ ప్రభాకర్‌రావు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఒకే దేశం..ఒకే ఎన్నిక' అర్థరహితం : వామపక్షాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తూ నిర్వీర్యం చేయడానికి కుట్ర చేసిందని, అందులో భాగమే 'ఒకే దేశం –ఒకే ఎన్నిక' అని, బిజెపి నిర్ణయాలనే మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తిరుపతిలో వివరించారని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, పి.మురళి స్పష్టం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఒకే దేశం– ఒకే ఎన్నికపై వామపక్షాలు వైఖరిని వారు వివరించారు. దేశంలో గందరగోళ వాతావరణం సృష్టిస్తూ, అమెరికాలోలా అధ్యక్ష పాలనను భారతదేశంలో తీసుకురావడానికి బిజెపి ప్రభుత్వం తహతహలాడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నిక జరిగితే ఏదేని కారణం చేత ఒక రాష్ట్రంలో ఆ ప్రభుత్వం రెండేళ్లలో కుప్పకూలిపోతే, మళ్లీ దేశం మొత్తం ఎన్నికలు జరుపుతారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఖర్చు తగ్గించుకోవడం అనేది ముమ్మాటికి సాకు మాత్రమేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరపలేని పరిస్థితులు ఉన్న నేటి రోజుల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు ఒకేసారి అన్ని రాష్ట్రాలకు ఎలా జరుపుతారని ప్రశ్నించారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటినుండి రాష్ట్రాలకు ఉన్న హక్కులను, రాష్ట్ర పరిధిలోని అంశాలను లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. పెట్రోల్ డీజిల్ పై జిఎస్టి ఎందుకు కలపలేదని ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, నాయకులు వేణుగోపాల్ పాల్గొన్నారు.

తిరుపతి ఎన్ఆర్ఐ విజయభేరి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో తిరుపతి ఎన్.ఆర్.ఐ. జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయాలు సాధించడానికి కారకులైన అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని, విద్యార్థుల తల్లిదండ్రులను ఎన్.ఆర్.ఐ. విద్యాసంస్థల ఛైర్మన్ ఆలపాటి రవీంద్ర, సెక్రెటరీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , డైరెక్టర్ కల్లూరి భాస్కరరావు అభినందనలు తెలియజేశారు. అద్భుత ఫలితాలు సాధించిన తమ విద్యార్థులు జూనియర్ ఎంపిసి కె. నందిని 465/470, కె. సోఫియా 464/470, కె. కీర్తన464/470, జె.లిఖిత 464/470, 460 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు 18 మంది, జూనియర్ బైపిసి లో ఏ అపర్ణ 435/440, ఎస్.అపర్ణ 431/440, ఎం. ప్రణిత 431/440,430 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు ఆరుగురు ఉన్నారు.

'గీతం' విజయకేతనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని గీతం కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో మంచి ఉత్తీర్ణతా శాతాన్ని కళాశాలకు తీసుకువచ్చారని అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థులు ఏడుగురు 466 నుండి 460 , 450 పైబడి 50 మంది విద్యార్థులు మార్కులు సాధించారని పేర్కొన్నారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో 986, 980, అదేవిధంగా మొదటి సంవత్సరం బైపిసి కోర్సులో ఐదుగురు విద్యార్థులు 429 నుండి 422 మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరం బైపీసీలో 983, 975, అలానే సీఈసీ కోర్సులో 969, 964, 959 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన అధ్యాపక బందాన్ని, విద్యార్థులను శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ బివి గోపీనాథ్ పాల్గొన్నారు.

భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగరంలో ప్రతి ఏడూ వేసవిలో ప్రత్యేకంగా కొత్తదనంతో ఆహ్లాదాన్ని అందించే భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మూడు అడుగుల ప్రధాన గేటుతో దేశ విదేశాల నుండి వచ్చిన విదేశీయులచే మనసును ఉత్సాహపరిచే విధంగా జలకన్యుడు, జలకన్యల విన్యాసాలను తిరుపతి నగర ప్రజలకు పరిచయం చేస్తున్నామన్నారు. అండర్ వాటర్ టన్నెల్ లో వివిధ రకాల అందమైన అరుదైన చేపలతో ఫిష్ అక్వేరియం, స్కూబా డైవింగ్, ఈ వేసవిలో అందరినీ కనువిందు చేస్తాయన్నారు. అతిపెద్ద జెయింట్ వీల్, కప్ అండ్ సాసర్, బ్రేక్ డాన్స్,

జలకన్యల వినోద విన్యాసం సూపర్

జంబోజేట్, డ్రాగన్ ట్రైన్, మినీ ట్రైన్, కొలంబస్, సెలంబో, హెలికాప్టర్, మేరీ గ్రౌండ్ వంటి 30 కి పైగా అబ్బురపరిచే ఎమ్యూజ్మెంట్ రైడ్స్ తో 100కి పైగా స్టాల్స్, ఎంటర్టైన్మెంట్ ఐటమ్స్ యువతను ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికష్ణ, అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పోరాటం సక్సెస్

ప్రజాశక్తి - రేణిగుంట పంచాయతీ కార్మికుల సమ్మె మూడో రోజూ కొనసాగింది. అయితే 15వేల జీతం పెంచి, ఏప్రిల్‌నెల నుంచి అమలు చేసేందుకు రాతపూర్వక హామీని ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ సురేష్‌నాయుడు ఇవ్వడంతో తాత్కాలికంగా విరమించారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, రాధాక్రిష్ణలతో చర్చలు ఫలప్రదం అయ్యాయి.

రేపు 'అమర'లో రోబోటిక్ డే

తిరుపతి టౌన్ : అమర ఆస్పత్రిలో 14వ తేదీ రోబోటిక్ డే ఆఫర్ నిర్వహిస్తున్నామని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తిరుమలేష్ పేర్కొన్నారు. ఉచిత రోబోటిక్ ఆర్మ్ అసిస్టెడ్ మోకాలు, హిప్ రీప్లేస్‌మెంట్ స్క్రీనింగ్ క్యాంపును విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం ఎల్‌ఐసి రోడ్డులోని కార్యాలయంలో సంఘం నెలవారీ సమావేశం అధ్యక్షులు కెఆర్.శంకర్ అధ్యక్షతన జరిగింది.

నిఖితది పరువు హత్యే

చంద్రగిరి డిఎస్‌పి ప్రసాద్ వెల్లడి

ప్రజాశక్తి – రామచంద్రాపురం (చంద్రగిరి)

చంద్రగిరి మండలం నర్సింగాపురంలో బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందన్న విషయం తమ దర్యాప్తులో పరువు హత్యగా తేలిందని చంద్రగిరి డిఎస్పి ప్రసాదరావు సిఐ సుబ్బరామిరెడ్డి చెప్పారు. చంద్రగిరి పోలీస్ స్టేషన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని నరసింగా పురం గ్రామంలో నివసిస్తున్న రజక కుటుంబానికి చెందిన చింతల సుజాత తన కుమార్తె నిఖిత (16) పక్క గ్రామమైన మిట్టపాలెం దళిత వాడలో ఉన్న అజయ్ తో ప్రేమలో పడి గర్భం దాల్చిందని, బలవంతంగా తల్లి అబార్షన్ చేయించిందని చెప్పారు. అజయ్‌తో తిరగకూడదని తల్లి తన కుమార్తెకు ఎంతగానో చెప్పింది. అయినప్పటికీ కుమార్తె తన మాట వినక పోవటంతో అజయ్ పైన పోక్సో కేసు నమోదు చేయించింది. దీంతో అజయ్ చిత్తూరు జైలులో మూడు నెలలు ఉండాల్సి వచ్చింది. జైలులో ఉన్నప్పుడే నిఖిత రెండు మూడు సార్లు అజయ్‌ని కలిసిందని తల్లి సమాచారం అందుకుంది. ఎంతకీ అజయ్‌ని విడవకపోవడం తల్లికి ఆగ్రహం కలిగిందని డీఎస్పీ తెలిపారు. ఇంటిలో ఉన్న కుమార్తెను కాళ్లు చేతులు కట్టివేసి నోరు ముక్కు గట్టిగా అదిమిపెట్టింది. కొంత సమయానికి గిలగిలా కొట్టుకుని నిఖిత ప్రాణం వదిలింది. తల్లి సుజాత ఎవరికి చెప్పకుండా తలుపు వేసుకొని తాళం వేసి తిరుమలలో పారిశుధ్యం పనికి వెళ్ళి పోయింది. ఏమి తెలియనట్లు మరుసటి రోజు ఉదయం భర్తకు ఫోన్ చేసి కుమార్తెను నిద్రలేపి పాఠశాలకు పంపించమని చెప్పింది. భర్త వెళ్లి చూడగా కుమార్తె నిఖత విగతజీవిగా పడి ఉంది. తల్లి తిరుమల నుంచి వచ్చి బంధువుల సహాయంతో ఆటోలో తీసుకుని వెళ్లి స్మశానంలో ఖననం చేసింది. దీనిపైన గ్రామస్తులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. ప్రేమికుడు అజయ్ కూడా నిఖిత హత్య చేయబడిందని అనుమానపడ్డాడు. నర్సింగాపురం గ్రామా రెవిన్యూ అధికారి అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో పోలీసులు దర్యాప్తు చేశారు. పోలీసులు మృతురాలి తల్లి సుజాతను విచారించగా తన మాటను ధిక్కరించి నందుకే తాను నిఖితను హత్య చేసినట్లు వెల్లడించింది. తల్లి సుజాత ఇచ్చిన వాంగ్మూలంతో అనుమానాస్పద మృతిని పరువు హత్యగా పోలీసులు తేల్చారు. దీంతో తల్లిని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. మీడియా సమావేశంలో డిఎస్పి,సిఐతో పాటు ఎస్ఐ అనిత పాల్గొన్నారు.

ఎంజీఎంకు రాష్ట్ర ర్యాంకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర విద్యా శాఖా శనివారం విడుదల చేసిన జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంజీఎం జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్. సాయి ప్రణవి 988 మార్కులు, బైపీసీలో ఎస్. బిందు వైష్ణవి 979 మార్కులు, సి ఈసీలో విభాగంలో కే. లోహిత 958 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసి విభాగంలో ఏ. భావన 467 మార్కులు, బైపీసీలో విభాగంలో కే. జ్యోతి కుమార్ హాసిని ప్రియ 434 మార్కులు, సిఈసీలో కిషోర్ 490 మార్కులు సాధించారు.

కన్నెమడుగు వేదశ్రీ ప్రతిభ

రాష్ట్ర విద్యాశాఖ వారు శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎంజీఎం కళాశాలలో చదివిన కన్నెమడుగు వేదశ్రీ విశేష ప్రతిభ కనబరచింది. ఈ విద్యార్థిని ఎంపీసీ విభాగంలో 965 మార్కులు సాధించింది. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెకు చెందిన కన్నెమడుగు దేవేంద్ర, పద్మావతి దంపతుల కుమార్తె ఈ బాలిక. వేదశ్రీ ప్రాథమిక దశ నుంచి చదువులో మంచి ప్రతిభ కనబరుస్తూ వస్తోంది. ఎంసెట్ లో మంచి ర్యాంకు సాధించి... భవిష్యత్తులో ఇంజనీర్ కావాలన్నదే తన ఆశయమని కన్నెమడుగు వేదశ్రీ చెబుతోంది.

'శ్రీచైతన్య' ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఇంటర్మీడియట్ ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రభంజనం సష్టించారని సంస్థ డైరెక్టర్లు సుష్మ, నాగేంద్ర తెలిపారు. 1000 మార్కులకు గాను సీనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ కోర్సులలో గణేష్ రెడ్డి 990, సార్వికా 990, ప్రణవి 990, హారిక 990, ప్రశాంత్ రెడ్డి 989, దివ్యశ్రీ 989, స్పందన 989, నవీన్ 989, 980కి పైగా 215 మంది, 950పైన 1120, 900కి పైన 2618 మంది విద్యార్థులు ప్రతిభ కనబరచారన్నారు. అలానే జూనియర్ ఇంటర్ ఎంపీసీ కోర్సులు 470 మార్కులకు గాను తన్మయి 466, దివ్య శరణ్య 465, జాహ్నవి 465, హంసలేఖ 465, రిషివేంద్ర 465, యశ్వంత్ కుమార్ 465, దివ్యశ్రీ 465, నాగ రిషిక 465, 450కి పైగా 416 మంది విద్యార్థులు, 400కి పైగా 2416 విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. అలానే బైపీసీ కోర్సులో 440 మార్కులకు గాను అభిజ్ఞ రెడ్డి 434, హర్షిత 434, జోషిత 434, 420కి పైగా 48 మంది, 400కి పైగా 381 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన అధ్యాపక బందానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ చైతన్య తిరుపతి శాఖ ఏజీఎం బివి ప్రసాద్, డీన్ లు కే ఎల్ జి ప్రసాద్, రామ్మోహనరావు, శ్రీనివాసరాజు, భాస్కర్, ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో ఎస్డీహెచ్ ఆర్ ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఇంటర్మీడియట్ ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని ఎస్డి హెచ్‌ఆర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచారని కళాశాల చైర్మన్ చక్రవర్తి రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపీసీ, బైపీసీ ద్వితీయ సంవత్సరం కోర్సులలో 1000 మార్కులకు గాను యువశ్రీ 960, హర్షిత 950, 35 మంది విద్యార్థులు 900 కు పైగా మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను ప్రణతి 446, సీఈసీ కోర్సులో 500 మార్కులకు గాను హర్షిత 460, 30 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించాలని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కళాశాల చైర్మన్ చక్రవర్తి రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు తెలిపారు.

'ఎమరాల్డ్స్' ఘన విజయం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలలో తిరుపతి నగర పరిధిలోని నరసింహ తీర్థం మార్గంలో గల ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ తెలిపారు. ఎంఈసి కోర్సులో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మురళి ధరన్ 973, నిరంజన్ రెడ్డి 972, బాలాజి 972, వాసు 971, సిఇసి కోర్సులో సంజయ్ ఆచారి 949, గణేష్ 948, పూర్ణేష్ 942, ఎంపిసి కోర్సులో కిరణ్ కుమార్ 971, త్రిశాంత్ 968, డి.పూర్ణేష్ 962, ప్రథమ సంవత్సరం ఎంఇసి కోర్సులో పూజిత 489, దేవేష్ రాయల్ 486, కావ్య 485, సిఇసి కోర్సులో తస్లీమ్ 476, తనుశ్రీ 475, సుదేవి 472, ఎంపిసి కోర్సులో టి.ఎమ్. మోహ్మద్ 448, ఎమ్. పవన్ సాయి 424 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణులైన విద్యార్థులను, అధ్యాపక బందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

తిరుపతిలో ఎవరి 'దర్బారు' వారిదే...!

ప్రజాదృష్టి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

రాజులు రాజ్యాలు ఏలే కాలంలో రాజ దర్బార్లు నిర్వహించేవారు. నేడు బూర్జువా పాలకులు ప్రజా దర్బార్లు పేరుతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'ఎవరి దర్బారు వారిదే' అన్న రీతిన వ్యవహరిస్తుండటం గమనార్హం. రెండు రోజుల క్రితం మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ తన నివాసంలో నిర్వహించగా, తాజాగా ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు శనివారం నిర్వహించారు.

గతంలో కాంగ్రెస్, టిడిపి, వైసిపి అధికారంలో ఉన్న సమయంలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. జన్మభూమి, గ్రామసభ, రచ్చబండ, ప్రజల వద్దకే పాలన తదితర రూపాల్లో ఈ కార్యక్రమాలు జరిగేవి. గతంలో టిడిపి హయాంలో ప్రజల వద్దకు పాలన నిర్వహించగా, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గడపగడపకు వైసిపి అంటూ మరో పద్ధతిని అనుసరించారు. పది నెలల క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గతంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహించే గ్రీవెన్స్ సెల్‌ను కొనసాగిస్తూనే ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకులు వారి వారి నివాసాలు, పార్టీ కార్యాలయాల వద్ద ప్రజా దర్బార్ పేరుతో సమావేశాలు నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నా, తిరుపతిలో భిన్నంగా ఉంటోంది. రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉంది. తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే గెలుపొందారు, తిరుపతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో బిజెపి ప్రత్యేక దష్టిసారించింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న మూడు కూటమి పార్టీలు తిరుపతిలో పట్టు కోసం తపన పడుతున్నాయి. తిరపతి ఎమ్మెల్యే జనసేన అరణి శ్రీనివాసులు శాసనసభ్యుని హోదాలో శనివారం ఎన్జీవో కాలనీలోని ఆయన నివాసం వద్ద ప్రజా దర్బారు నిర్వహించారు. దీనిని నిశితంగా గమనించిన టిడిపి తాము కూడా తక్కువేమి కాదని, తిరుపతి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో స్విమ్స్ ఆసుపత్రి సమీపంలోని ఆమె నివాసం వద్ద ప్రజాదర్బారును రెండు రోజుల క్రితం నిర్వహించారు. దీంతో తిరపతి నియోజకవర్గంలో ఎవరి దర్బారు వారు అన్న చందంగా తయారయింది. తిరుపతి ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెబితే పరిష్కరిస్తారో, ఎవరితో విన్నవించుకోవాలో చెప్పుకోలేని అయోమయ స్థితిలోకి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే దర్బారు పేరుతో వినతులు స్వీకరించడమే తప్ప, పరిష్కరించడంలో ఆ ఉత్సాహం లేదన్న చర్చ నడుస్తోంది.



రామ్ అకాడమీ విజయభేరి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరము పరీక్ష ఫలితాలలో తిరుపతి రామ్ అకాడమీ విద్యార్థులు మరోసారి విజయభేరి మోగించారని డైరెక్టర్ మధుసూదన్ తెలిపారు. సీనియర్ జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో కీర్తన 947, జాస్మిన్ 929, హర్షవర్ధన్ 927, ప్రీతి 925, ప్రణమ్యా 920, చరణ్ కార్తికేయ 899, మనోజ్ 888, గిరి ప్రశాంత్, లయ వర్ధన్, రోజా, మహేష్, మానస, పూజిత, మీరా మొదలగు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. సీనియర్ ఇంటర్లో 98శాతం, జూనియర్ ఇంటర్లో 94శాతం ఉత్తీర్ణులైనట్లు డైరెక్టర్ మధుసూదన్ తెలిపారు. అడ్మిషన్లకు సంప్రదించవచ్చని డైరెక్టర్ మధుసూదన్ తెలిపారు.

ఆక్రమణలు తొలగించండి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరులో రోజు రోజుకి ఆక్రమణలు పెరిగిపోతున్నాయని, పురపాలక కమిషనర్ స్పందించి ఆక్రమణలను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంటా శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లుకు పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని హై స్కూల్ రోడ్డులో, పురపాలక అధికారులు ఒక అంగడిని తొలగించారన్నారు. ఇప్పటికే పట్టణంలోని పలు ప్రభుత్వ భూములు, రోడ్లు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమయ్య, సుబ్బరాజు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ విపరీతంగా జరుగుతుందని, చెన్నూరు గ్రామం వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా పాత మైనింగ్ కాగితాలను పెట్టుకొని నిరంతరాయంగా మైనింగ్ చేస్తున్నారని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేరిగ మురళి డిమాండ్ చేశారు. ఆ మైన్ల పరిశీలనకు శనివారం ఎమ్మెల్యే మేరిగ మురళి, వైసీపీ నాయకులు సనత్ నగర్‌లోని ఆయన నివాసం నుండి బయలుదేరారు. వీరిని పోలీసులు అక్కడే అడ్డుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని ఎమ్మెల్యేకి నోటీసులు అందజేశారు. దీంతో ఆయన ఇంటిలోనే ఉండిపోయారు. ఈ సందర్భంగా మేరిగ మురళి మాట్లాడుతూ అక్రమ మైనింగ్‌పై సబ్ కలెక్టర్, డి.ఎస్.పికు వినతి పత్రాలు అందిస్తున్నామని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ మోహన్ రెడ్డి, గురవయ్య, సునీల్ రెడ్డి, వాసు, సుభాన్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వెంకటరత్నం

ప్రజాశక్తి -బాలాయపల్లి : బాలాయపల్లి మండలం, జయంపు నివాసి టిడిపి సీనియర్ నేత మున్నారపు వెంకటరత్నం యాదవ్ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు స్థానిక సమస్యలు వివరించి పరిష్కారం చూపాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబులరెడ్డి

ప్రజాశక్తి - రామచంద్రపురం: వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రపురం మండలం, రామాపురానికి చెందిన ఓబులరెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, భూమన కరుణాకర్ రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్ టీ షర్టులు ఆవిష్కరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల టీ షర్టులను శనివారం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని, ఈ క్రమంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, వెంకటేష్, ప్రసాద్, ఇంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: శనివారం పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 5 మందికి, పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ముగ్గురికి, మొత్తం 8 మంది హెల్పర్ పోస్టులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు, పిచ్చాటూరు సిడిపిఓలు, దేవ కుమారి, శోభారాణి, ఏఎంసి మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పద్మ రాజు, ఎస్.ఎం సురేష్, మల్లికార్జున రెడ్డి, వాసు రెడ్డి, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

పాయిఖానా ప్రారంభం

ప్రజాశక్తి - చిల్లకూరు: చిల్లకూరు మండలం, లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం శనివారం రాజనేని రామనాయుడు ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీనివాసరావు చేతుల మీదుగా పాయిఖానా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు ప్రజేంద్ర మాట్లాడుతూ సుమారు 7 లక్షల రూపాయలతో మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చిన శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, శ్రీనివాసులు, స్థానికులు ఉడత శ్రీనివాసులు, టిడిపి మండల కార్యదర్శి చిరంజీవి పాల్గొన్నారు.

చంద్రశేఖర్ రాజుకు అవార్డు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ట్రెడిషనల్ మెడిసిన్ ఇంటిగ్రేటింగ్ మోడరన్ అండ్ నేచురల్ థెరపీస్ 2025పై ఎస్వీ యూనివర్సిటీలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో యూనివర్సిటీ రిజిస్ట్రార్ భూపతినాయుడు, డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ కామాక్షమ్మ చేతుల మీదుగా పుత్తూరు శల్య వైద్యులు ఎస్.చంద్రశేఖర్ రాజు అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయిలో సాంప్రదాయ పుత్తూరు బోన్ సెట్టింగ్ రంగానికి చేసిన కృషికి గుర్తింపుగా బెస్ట్ ట్రెడిషనల్ బోన్ సెట్టర్ అవార్డు అందుకున్నారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి -తిరుపతి(మంగళం): రేపు అంబేద్కర్ 134వ జయంతి జరుపుకోనున్నారని, తిరుపతిలో బస్టాండ్ వద్ద ప్రభుత్వం అంబేద్కర్ జయంతి నిర్వహిస్తుందని, ఈ జయంతిని విజయవంతం చేద్దామని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్, ప్రధాన కార్యదర్శి భూపాల్ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో సుబ్రహ్మణ్యం, జయరాం, దామోదరం, బిట్టు, మురళి, విజయ్, ధనంజయులు, గంగాధరం, జయచంద్ర పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పుత్తూరుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు డి.ఎస్.గణేష్‌ను టీడీపీ అధికార ప్రతినిధి దిన్న బాబు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, రామచంద్రపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవానందనాయుడు, టీడీపీ నాయకులు బాబు, చంద్రశేఖర్, మోహన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు 'గురుకుల మిత్ర' సంస్మరణ సభ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఆంధ్ర రాష్ట్రంలో ఆక్యుపంక్చర్ వైద్యానికి ఆద్యుడు, ప్రత్యామ్నాయ వైద్య విధాన ప్రాధాన్యతను అవిరళ పరిచిన డాక్టర్ గురుకుల మిత్ర 18వ వర్ధంతి సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు యశోద నగర్ బోస్ వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని తిరుపతికి చెందిన ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు డాక్టర్ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఆధునిక వైద్య రంగంలో కొన్ని పెద్దరోగులు వ్యక్తమవుతున్న నేపథ్యంలో డాక్టర్ గురుకుల మిత్ర లాంటి వైద్యుల ప్రాణాల్గారిణి ఇచ్చిన ప్రాధాన్యత, సామాన్యుడి పట్ల వారి నిబద్ధత గురించి తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

ఇంటర్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులం, (బాలురు) కస్తూర్బా గాంధీ విద్యాలయం (బాలికలు) కళాశాలల ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత చెందారు. ఎంజెపి, బి సి గురుకులం ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో 121/122లో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం 119/119 నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ సీనియర్ ఇంటర్ నాగ వినయ్ 982/1000, లోకేష్ (బైపిసి) 978/1000, ఉమా మహేష్ (సిఇసి) 933/1000 మంచి మార్కులను సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకేషనల్ సీనియర్ ఇంటర్ గ్రూపులోని విద్యార్థినిలు 19 మందికి గాను 17 మంది పాసయ్యారు. ప్రథమ సంవత్సరంలో గాయత్రి 480 మార్కులు, చందు 474 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్‌లో కీర్తన 949/1000 మార్కులు సాధించింది. మావిళ్ళపాడు ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల్లో దేవసేన సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 843/1000 మార్కులు సాధించింది. బొమ్మయ్య (ఎంపీసీ)438/470, భవానిశ్రీ జూనియర్ ఇంటర్ సీఇ సి 428/500 మార్కులు సాధించారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శనివారం విడుదలైన సీనియర్ ఇంటర్ ఫలితాల్లో కాసా గార్డెన్ అంబేద్కర్ బాలికల గురుకులం విద్యార్థులు సత్తా చాటారు. నూటికి నూరుశాతం ఫలితాలు సాధించి గురుకులానికి ఖ్యాతిని తెచ్చారు. ఎంపీసీలో శరణ్య 960 మార్కులు, బైపీసీలో తులసీ 958 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. మరో 20 మంది సీనియర్ ఇంటర్ విద్యార్థినిలు 500 పైగా మార్కులు సాధించి కళాశాల పేరు నిలబెట్టినట్లు ప్రిన్సిపాల్ మాధవీ లత తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 93.54 శాతం ఉత్తీర్ణత నమోదు అయినట్లు ఆమె వివరించారు. జూనియర్ బైపీసీలో కేదారి 434 మార్కులు సాధించి కళాశాల టాపర్ గానూ, రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఆమె అభినందించారు. అందుకు దోహదపడ్డ అధ్యాపక బృందానికి ప్రశంసలు అందజేశారు.

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: ఇంటర్ పరీక్ష ఫలితాలలో మండలంలోని మోడల్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారని ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 70 శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సర విద్యార్థులు 98% ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కుందన 930, గోవర్ధన 928, అశ్విని 862, బైపీసీలో యతీష్ రెడ్డి 890, ప్రవళిక 860, సుస్మిత 826, సీఈసీలో రాజేశ్వరి 942, ముకిత్ 928, సునీత 916 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో రెడ్డి ప్రియ 440, ముజాహిద్ 435, అఖిల 422, బైపిసిలో లహరి 416, నజ్రిన్ 407, రోహిత్ 407, ఎంఈసిలో ఎస్టర్ రాణి 450, విష్ణు ప్రియ 406, ఖ్యాతి ప్రియ 465, యామిని 449, నికిత 436 మార్కులు సాధించి మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారని తెలియజేశారు.

ప్రజాశక్తి -కోట : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోట మండలం, శ్రీ ప్రగతి కళాశాల్లో జూనియర్ ఇంటర్ విద్యార్థులు 130 మందికి గాను 127 మంది ఉత్తీర్ణత సాధించగా, సీనియర్ ఇంటర్‌లో 135 మందికి గాను 133 మంది ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో ఆశ్రిత 986 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సుమ 984 మార్కులతో ప్రథమ స్థానం, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో సాయి జస్విత 464 మార్కులతో ప్రథమ స్థానం, ఎమ్.కావ్యశ్రీ, పి.వాసవిలు 463 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. జూనియర్ సిఈసిలో బి.పల్లవి 437 మార్కులతో ప్రథమ స్థానం, సీనియర్ సీఈసీలో చరణ్ 879 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ విద్యార్థులను అభినందించారు. బీసీ గురుకుల కళాశాలలో సీనియర్ బైపిసి సిహెచ్ మధు 970, సీనియర్ ఎంపీసీ మోహన్ బాబు 982, సీనియర్ సిఈసి రంజిత్ 950, సీనియర్ ఎమ్ఈసి చక్రధర్ 974 మార్కులు సాధించినట్లు బీసీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కే. నారాయణ రావు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సర విద్యార్థులు 100 శాతం, మొదటి సంవత్సరం విద్యార్థులు 98 శాతం ఫలితాలను సాధించారని ప్రిన్సిపల్ అద్దూరి వెంకటేశ్వర్లు తెలియజేశారు.

ప్రజాశక్తి - రామచంద్రపురం (పాకాల) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో పాకాల ప్రభుత్వ బాలికల జనియర్ కళాశాల విద్యార్థినులు విజయ దుందుభీ మ్రోగించారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ బేబీశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సర పరీక్షలకు సంబంధించి 97 మంది విద్యార్థినులకుగాను 57 మంది విజయం సాధించారు. ద్వితీయ సంవత్సరమునకు సంబంధించి 94ను 78 నుంది ఉత్తర్ణత పొంది 83% ఫలితాలు సాధించారు. వీరిలో 1000 మారుక్కలకు గాను ఎంపిసీలో వెన్నెల 978, బైపీసీలో బేబీ 963, ఎంఈసీలో నవ్య 892, బి అండ్ ఆర్ ఎం గ్రూపు నందు కె. పురం దశ్వరి 884, సిఎస్ సి గ్రూపులో జహ్నవి 963 మార్కులు సాధించారు. ఈ పరీక్షలలో పాసైన ప్రతి విద్యార్థినికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చేబీశ్వర రెడ్డి, అధ్యాపక బృందం అభినందనలు తెలియచేశారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో గూడూరు, స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎం.పి.సి గ్రూప్‌లో జి.చరణ్ 1000 మార్కులకు గాను 986 మార్కులు సాధించారు. అదేవిధంగా ఎస్.కె.అలమాస్ బేగం 984, పి.చందు 977, వంశీ 976, మార్కులు సాధించారు. సి. ఈ.సి గ్రూప్‌లో సాయి దేవ హర్షిణి 926, ఇందు 908, బై.పి.సి గ్రూప్‌లో ఈ.చార్లెస్ 925 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 470 కి గాను 450, సుస్వర 447 మార్కులు సాధించారు అన్నారు. కలశాల యాజమాన్యం విద్యార్థిలను అభినందించారు.

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి) శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో టావర్స్‌గా నిలిచిన విద్యార్థినుల

వివరాలను చంద్రగిరి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఆవర్ష 982/1000 ఎంపిసి జిల్లా టాపర్, మధుమతి 971 బైపిసి, మనస్విని 954 సిఈసి, భారతి 931 సిజిటీ, హేమావతి 942 ఓఏ, వర్ష 966 ఎస్టి ఎంపిహెచ్ డబ్ల్యు మార్కులతో సెకండియ్యార్ టాపర్స్‌గా నిలిచారు. ఫస్ట్ ఇయర్‌లో ధనలక్ష్మి 431/440, బైపిసి జిల్లా టాపర్, టి.సంజన 461/470 ఎంపిసి జిల్లా టాపర్, అనుప్రియ 442/ 500 సిఈసి, మునిరమ్యశ్రీ 472/500 సిజిటి జిల్లా టాపర్, అనూప 489/500 ఓఏ జిల్లా టాపర్, ప్రియ 484/500 ఎంపిహెచ్ డబ్ల్యు మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన వారిని ప్రిన్సిపల్ అభినందించారు.

ప్రజాశక్తి - చిల్లకూరు: ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాలలో చిల్లకూరు, సాయి విద్యానికేతన్ జూనియర్

కాలేజీలో విద్యార్థిని గాయత్రి 465/470 మార్కులు సాధించి, గూడూరు డివిజన్‌లో ప్రథమ స్థానాన్ని, మౌనిష 464/470 ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మరో 12 మంది విద్యార్థులు 450 పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్రరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ బాబు రెడ్డి, ప్రిన్సిపల్ మునిశేఖర్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : ఇంటర్ ఫలితాల్లో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరచి 93% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి పేర్కొన్నారు. కళాశాల టాపర్ వంశికను (ఎమ్‌పిసి 982/1000) ప్రత్యేకంగా అభినందించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు దివ్య 432/440 బైపీసి, ఎంసి మృదుల ఎమ్పిసి 461/470, లావణ్య ఎమ్‌పిసి 461/470, స్రవంతి ఎమ్ఈసి 485/500, అనిత బైపీసీ ఇ ఎమ్ 431/440, సి అరుణ బైపీసీ ఇ ఎమ్ 431/440, ఎ చాందిని బై పి సి ఇ ఎమ్ 427/440, వై లావణ్య బైపీసీ 427/440, నవ్య బైపిసి 425/440, ప్రణీత హెచ్ఈసి 483/500, చందన హెచ్ఈసి 486/500, పూజ హెచ్‌సి 482/500, ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు వంశిక ఎంపీసీ 982/1000, లక్ష్మీ ప్రసన్న ఎమ్‌పిసి 980/1000, గీతాంజలి ఎమ్ పి సి 977/1000, శిరీష బైపిసి 976/1000, స్పందన ఎమ్‌పిసి 975/1000, నందిని ఎంపిసి 974/100, పావని ఎమ్‌పిసి 974/100, కావ్య ఎంపిసి 969/1000, శ్రీలక్ష్మి బైపిసి 969/100, గాయత్రి ఎంపిసి 966/100, గంగోత్రి ఎమ్ పి సి 966/1000, శిరీష బైపీసి 980/1000, నవ్య బైపిసి 975/1000, మానస సిఇసి 977/1000 మార్కులు సాధించారు. ప్రతిభ కనబరచిన వారిని కళాశాల యామాన్యం అభినందించారు.

ప్రజాశక్తి - క్యాంపస్ : ఇంటర్ ఫలితాల్లో ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరచారు.రెండవ సంవత్సరంలో 355 మందికి 300 మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరంలో 531 మందికి 309 మంది ఉత్తీర్ణులయ్యారు. సీనియర్ బైపిసి, వెంకట చరణ్ 977, పవన్ కుమార్ 972 మార్కులు, సిఈసి జస్వంత్ 969, ఎమ్ఈసి శ్యామ్ 964 మార్కులు, ఎమ్‌పిసిలో నంద కిశోర్ 951, శ్రీను 945 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఎమ్‌పిసి లక్ష్మీ చరణ్ 461, యోగేశ్వర 460, ఎమ్ఈసి వరుణ్ సందేశ్ 478, గౌతమ్ 473 మార్కులు, బైపిసి కార్తిక్, దుర్గా ప్రసాద్ 429 మార్కులు, ఎమ్‌పిసి మహేష్ 456 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు విద్యార్థులను అభినందించారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిక మండలం, వికాస్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో పోలూరు రాఖీ 1000కి 970 మార్కులు, మహేంద్ర 889 మార్కులు, మదన్ 865 మార్కులు, రేవంత్ 861 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను వికాస్ విద్యాసంస్థల చైర్మన్ పల్లమాల సుధాకర్, కళాశాల ప్రిన్సిపల్ మనోహర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజాశక్తి - సత్యవేడు: ఇంటర్ పరీక్షల ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 981 మార్కులతో పి.లక్ష్మీప్రసాద్

ఎంపీసీ విద్యార్థి మండలంలో మొదటి స్థానంలో నిలవగా, 978 మార్కులతో కీర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ఎంపీసీ చదువుతూ మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీకి సంబంధించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో చదువుతున్న హశ్రిత 976 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచారు. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్లస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలలో 100% విద్యార్థులు పాస్ సాధించారు. సత్యవేడు శ్రీ డి. బాబు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పరందాం తెలిపిన వివరాల మేరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం, ఎంపీసీలో 1000కి 972మార్కులు సాధించి విద్యార్థిని హేమలత మొదటి స్థానంలో నిలవగా, 968/1000 మార్కులతో కిషోర్ 968/1000, మనస్విని ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపిసి గ్రూపులో 975 మార్కులు సాధించిన విద్యార్థిని అశ్విత మొదటి స్థానంలో నిలవగా, 958/1000 మార్కులు సాధించి మనీషా రెండవ స్థానంలో, 953/1000 మార్కులతో జయలక్ష్మి తృతీయ స్థానంలో నిలిచారు. సిఈసిలో 894/1000 మార్కులు సాధించిన రేవతి మొదటి స్థానం, 883/1000 మార్కులతో లయ రెండవ స్థానం, హేమా 868/1000 తృతీయ స్థానం, ఎంఈసీలో అక్షయ 910/1000 ప్రథమ స్థానం, హేమప్రియ 898/1000 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్ సిఈసి గ్రూపులో 456 /470 మార్కులతో భూమిక మొదటి స్థానంలో, 441 /470 మార్కులతో చక్రిత 441 /470, రాఘవేంద్ర 441/470 మార్కులతో ద్వితీయ స్థానం, సిఈసిలో రషీదా 456/500 మార్కులతో ప్రథమ స్థానం, మదీనా 450/500 ద్వితీయ స్థానం, ఎంపిడబ్ల్యుహెచ్ కోర్సులో 440/500 సంవిత సాధించారు. ద్వితీయ సంవత్సరం121 మంది పరీక్షలకు హాజరుకాగా 118 మంది పాసయ్యారు. కళాశాల కరస్పాండెంట్ పరందాం, అధ్యాపకులు భాస్కర్, పళని, ఈశ్వర్, ప్రసన్నకుమార్, అయులు, అపర్ణ, సూర్య, భానుప్రియ, దీపా, ప్రియాంక, సుకన్య, యామిని, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

టీటీడీని అప్రతిష్ట పాలు చేస్తున్నారు : నరసింహ యాదవ్

■ ఆవుల మృతి ప్రచారం ఓ కుట్ర కోణమే: రవి నాయుడు

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): టీటీడీ ప్రతిష్టపై దిగజారుడు విమర్శలు చేస్తూ అప్రతిష్ట పాలు చేయాలని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు భూమన అభినయ రెడ్డి కంకణం కట్టుకున్నారని రాష్ట్ర యాదవ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో శాప్ చైర్మన్ రవి నాయుడుతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోవుల మృతిని అడ్డుపెట్టుకొని రాజకీయలబ్దికోసం పాకులాడుతున్నారన్నారు. ఇంకా కొంతమంది టీటీడీ అధికారులు భూమన కరుణాకర్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, త్వరలోనే వారి భరతం పడతామన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ టిటిడి గోశాలలో గోవుల మృతి వెనుక కుట్ర కోణం దాగి ఉందని, గతంలో ఇక్కడ పనిచేసిన హరినాథ రెడ్డి భూమన కరుణాకర్ రెడ్డికి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడన్నారు. స్వదేశీ ఆవుల పేరుతో పెద్ద డ్రామాని నడిపారని దానిని త్వరలో బయట పెడతామన్నారు. టీటీడీ స్పందించి భూమనపై కేసు నమోదు చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి జోనల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, సుబ్బు యాదవ్, కొట్టే హేమంత్ రాయల్, వెంకటేష్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు రద్దు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఎన్‌డిఎ ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు బిల్లు ముస్లింల సమస్య కాదని, అన్ని వర్గాల ఆస్తులను దోచుకొని బడా కార్పొరేట్‌లకు దోచిపెట్టే చర్య అని ఆరోపించారు. బిల్లు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ముస్లిం మత పెద్ద షఫీ ఖాదర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల మైనారిటీలను దెబ్బతీయడానికి పనిచేస్తుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈ జీవోను రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ, ఇన్సాఫ్ నాయకులు అల్లాబక్ష, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏ రాధాకృష్ణ ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే శివారెడ్డి ప్రజా సంఘాల నాయకులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి ఎన్ డి రవి ఎన్ శ్రీరాములు కే వై రాజా ఎం శివ గోవింద స్వామి కే పద్మనాభరెడ్డి మహేంద్ర , రాము ప్రమీల విజయ అలివేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాన్ భాష, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సంఘాలు పాల్గొన్నారు.

కూల్‌డ్రింక్స్ వద్దు..సహజ పానీయాలే ముద్దు : జెవివి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : 'ఆరోగ్యానికి ప్రమాదకర మైన విదేశీ కూల్‌డ్రింక్స్ వద్దని.. సహజ పానీయాలే ముద్దు' అని జెవివి జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప ఆధ్వర్యంలో కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. మజ్జిగ, నిమ్మరసం, పండ్లరసాలు, కొబ్బరినీళ్లు, రాగిజావ తాగడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఎండాకాలంలో వీటిని తాగడం వల్ల చిన్న వ్యాపారులకు మేలు చేసిన వాళ్లం అవుతామని, ఆరోగ్యంగా ఉంటామన్నారు. విదేశీ కూల్‌డ్రింక్‌లు తాగడం వల్ల కార్పొరేట్ కంపెనీలు లాభపడతాయని, అనారోగ్యానికి దోహద పడతాయన్నారు. ఈ మేరకు ప్రకాశం పార్కుకు వచ్చే వ్యాయామ నడకదారులకు కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు మాధురి, బిర్లానాయుడు, రఫీ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వంగవీటి విగ్రహం నెలకొల్పాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ : ఉమ్మడి చిత్తూర్ జిల్లా రాధా-రంగా మిత్రమండలి అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో తిరుపతిలో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని, అయన పేదలకోసం ఇళ్ల పట్టాలకోసం అమరణ నిరాహాదీక్ష చేస్తున్న సమయంలో దుండగుల చేతులో హత్య గావించబడటం అప్పట్లో దేశం మొత్తం కన్నీటితో నివాళులు అర్పించిందని పేర్కొన్నారు. అలంటి మహనీయుని విగ్రహం తిరుపతి నెలకొల్పేందుకు కషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి నాయకులు బెల్లంకొండ సురేష్, బత్తేన మధుబాబు పాల్గొన్నారు.

చాత్రావాస కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సౌకర్యాల నిమిత్తం నిర్మించిన చాత్రావాస కార్యాలయాన్ని శనివారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, వైస్ ఛాన్సలర్ ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తిలు ప్రారంభించారు. ఆయన హాస్టల్ ఆఫీస్‌ని పరిశీలించి, అక్కడ ప్రదర్శించిన సాంస్క్రిట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ని తిలకించి హర్షాన్ని వ్యక్తం చేశారు. వైస్ ఛాన్సలర్ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వెంకయ్య నాయుడుకు తెలుగు భాష పట్ల ఉన్నటువంటి ప్రేమ, గౌరవం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ప్రొ.రజినీకాంత్ శుక్ల, రిజిస్ట్రార్ కె.వెంకటనారాయణ రావు, ఫినాన్స్ ఆఫీసర్ ప్రొ.రాధా గోవింద త్రిపాఠి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, విశ్వవిద్యాలయ ప్రోక్టర్ ప్రొ.సి.రంగనాథన్, వేద వేదాంగ డీన్ ప్రొ.కృష్ణేశ్వర ఝా, సాహిత్య సంస్కృత డీన్ ప్రొ.సత్యనారాయణాచార్య, పి.ఆర్.ఓ. ప్రొ.వి.రమేష్ బాబు, ఎ.పి.ఆర్.ఓ. డా.కనపాల కుమార్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.ఎ.చందూలాల్, విశ్వవిద్యాలయ ఇంజనీర్ టి.భరణి కుమార్ మరియు విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి - వరదయ్యపాలెం : కడూరు బ్రిడ్జిపై డివైడర్లను ఢీకొని కంటెయినర్ రోడ్డుకు అడ్డంగా ప్రమాదకరంగా ఆగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాహదారిపై వాహనాలు సుమారు గంటకుపైగా నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. స్థానిక పోలీసులు క్రేన్‌తో కంటైనర్‌ను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ని నియంత్రణలోకి తెచ్చారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రైలు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గూడూరు రైల్వే స్టేషన్ లో శనివారం చోటుచేసుకుంది. గూడూరు రైల్వే పోలీసుల కథనం మేరకు గూడూరు రైల్వే స్టేషన్‌లో రైలు పట్టాలు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని బెంగళూరు నుండి గౌహతి వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢీ కొట్టడం జరిగిందన్నారు. చికిత్సకోసం ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే మృతిచెందాడని వైద్యులు తెలిపారన్నారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు.

ఆటో బోల్తా.. మహిళ మృతి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని షుగర్ ఫ్యాక్టరీ మలుపు వద్ద కేవిపురం మండలం, తిమ్మసముద్రం గ్రామానికి చెందిన భార్య, భర్త, కుమారుడు బుచ్చినాయుడు కండ్రిగ మండలం, తలారబెట్టి పంచాయతీ సంతలో కూరగాయలు అమ్ముకునేందుకు ఆటోలో వస్తుండగా పదో మైలు షుగర్ ఫ్యాక్టరీ మలుపు వద్ద, ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడింది. ఈ ప్రమాదంలో భార్య మునెమ్మ (48) మృతి చెందగా, భర్త పూల రెడ్డి, కుమారుడు శ్రీనివాసులుకు గాయాలయ్యాయి. బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ విశ్వనాధ నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని, మృత దేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి, క్షతగాత్రులకు చికిత్స చేయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

దాడులు ఆటవికం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : సమాజంలో ఇంకా నిమ్న కులాలపై అగ్ర కులాల వారు దాడులకు తెగబడుతుండటం ఆటవికమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి రెడ్డిపల్లి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ర కులాల దాడిలో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విరూపాక్షపురం గిరిజనులను శనివారం కేవీపీఎస్ నాయకులతో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగితెలుసుకున్నారు. కేవలం తాము అగ్ర కులాల వారమన్న అహంతోనే గద్దగుంటకు చెందిన చైతన్య, అతడి తరపు బంధువులు వెంకటేష్ (35), నాగయ్య(60)లపై దాడి చేసినట్లు సురేష్ అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామనీ, వెంటనే బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గురునాధం, సంక్రాంతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి మూసివేతతో అవస్థ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చెన్నై-ముంబై రైల్వే గేటు నెం.64 లైన్‌లో భాగంగా వడమాలపేట, పుత్తూరు మండలాల పరిధిలోని మజ్జిగ గుంట సమీపంలో ఏర్పాటు చేసినా అండర్ బ్రిడ్జిలను మరమ్మత్తుల నేపథ్యంలో ముందస్తు సమాచారం లేకుండా రెండు నెలలు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. దీంతో అక్కడ రాకపోకలు సాగించే గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. సుమారుగా 7000 జనాభా కలిగిన గ్రామ పంచాయతీ లో నిత్యం ఆ అండర్ బ్రిడ్జిల ద్వారా ప్రయాణిస్తుంటారు. ప్రస్తుతం అప్పలాయిగుంట రహదారి మార్గంలో ఏయం పురం మీదుగా గుంతల రోడ్ల ద్వారా ఎస్‌బిఆర్ పురం గ్రామానికి రాకపోకలు సాగిస్తున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా రాకపోకలు సాగించడానికి వీలులేకుండా మూసివేశారని సర్పంచ్ మణి రాజుకు గ్రామస్తులు తెలిపారు. స్పందించిన సర్పంచ్ మణి రాజు శనివారం జెసిబి సాయంతో గుంతల మయంగా ఉన్న రోడ్లను మట్టితో చదును చేయించి తాత్కాలికంగా గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మణి రాజు మాట్లాడుతూ అండర్ బ్రిడ్జి పక్కనున్న గుళూరు చెరువు నీరు సాగే కలవర్ట్ కలుజు దారి ద్వారా ప్రత్యామ్యాయ మార్గం చూపాలని అధికారులను కోరారు.

వాసవీ మాత ఆలయ స్థలాన్ని కాపాడుకుంటాం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు సత్రపు వీధిలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి విరాళంగా ఇచ్చిన స్థలంలో కొంతమంది గ్రావెల్ రోడ్డు వేయగా, దేవస్థాన కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు వేసిన రోడ్డును తొలగించే ఏర్పాట్లు చేశారు. గూడూరు పట్టణంలోని సత్రపు వీధిలో పట్టణానికి చెందిన మొగుళ్ళురు రామస్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి విరాళంగా 75 సెంట్లు భూమిని 25 సంవత్సరాల క్రిందట ఇచ్చారు. ఈ స్థలం ఖాళీగా ఉంది. ఇటీవల ఈ స్థలంలో కొంతమంది మట్టి రోడ్డు వేయగా, దేవస్థాన కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు స్థలం వద్దకు చేరుకొని వేసిన రోడ్డును తొలగించే ఏర్పాట్లు చేశారు. దేవస్థాన కమిటీ గౌరవాధ్యక్షులు సోమిశెట్టి చెంచురామయ్య మాట్లాడుతూ అమ్మవారికి ఇచ్చిన ఈ భూమిలో కొంతమంది రోడ్డు వేస్తుండగా దాన్ని నిలుపుదల చేయించామన్నారు. ఆలయ స్థలాన్ని ఎవరు ఆక్రమించొద్దని కోరారు. ఈ పరిశీలనలో కోట రామారావు, సురేష్, పాదర్తి ప్రసాద్, ఎస్.ఎల్.ఎన్ బాబు ,సుబ్బారావు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట సిఐటియు కార్యదర్శిగా హరినాథ్

ప్రజాశక్తి - రేణిగుంట : రేణిగుంట సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులుగా కాంజేరి సెల్వరాజ్, కొండ్రెడ్డి హరినాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం విస్తృతస్థాయి సమావేశం పి.రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య హాజరయ్యారు. 23 మందితో మండల కమిటీ నూతనంగా ఎన్నికయ్యింది. మేడే స్ఫూర్తితో మే 20న జరగన్ను సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : TIRUPATI
ARC. No. 144 /2024
Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd.,Tirupati Rep. by its Manager /Foreman ....Disputant
Vs.
P.Mahuri & OTHERS ...Opponents
Opponent No. 4 :
B.SURESH NAIK,
S/O B.GOPENAIK, D.N0.8-24/A,
S.N.PURAM, TIRUPATI,
PIN:-517501. CELL-8500826315.
Please take notice that above suit is posted to 15-05-2025 for your appearance before the above said Honourable Deputy Registrar of Chits, Opp. TUDA Office, Tirupati at 10:30 A.M either in person or through an advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.
Hg Date: 15-05-2025
S.HARI PRASAD, B.A., LLB,
ADVOCATE Tirupati.

వైభవంగా తుంబురు తీర్థ ముక్కోటి

తీర్థ స్నానమాచరించిన 14,500పైగా భక్తులు

ప్రజాశక్తి - తిరుమల: తిరుమలలోని శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబురు తీర్థ ముక్కోటిలో దాదాపు 14,500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఏప్రిల్ 11న సుమారు 3,500 మంది, ఏప్రిల్ 12న 11వేల మంది భక్తులు తీర్థ స్నానం ఆచరించారు.

టీటీడీ విస్తృత ఏర్పాట్లు

టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు అధికారులు తుంబురు తీర్థానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా ఉదయం 5 గంటల నుండి నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు భక్తులకు శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులు భోజనం చేసేందుకు వీలుగా అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, ఆస్తమా, స్థూల కాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించలేదు. పాప వినాశనం వద్ద పార్కింగ్ సమస్య కారణంగా భక్తులను ఆర్టీసీ బస్సులలో మాత్రమే అనుమతించారు. తుంబురు తీర్థానికి అటవీ మార్గంలో వెళ్ళే సమయంలో భక్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రేడియో, బ్రాడ్‌కాస్టింగ్ విభాగం ఆధ్వర్యంలో నిరంతరాయంగా ప్రకటనలు చేశారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తుంబురు తీర్థం, పాపవినాశనం వద్ద పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ అదనపు సిబ్బందిని నియమించారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు సేవలందించేందుకు అంబులెన్స్‌లను, పారామెడికల్ సిబ్బందిని అవసరమైన మందులు అందుబాటులో ఉంచారు. మరోవైపు టీటీడీ భద్రతా విభాగం, పోలీసులు, అటవీశాఖ సిబ్బంది కలిసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. టీటీడీ కల్పించిన అన్నప్రసాదాలు, తాగునీరు, ఇతర ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. టీటీడీ చేసిన ఏర్పాట్లను డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, వైద్య అధికారి డాక్టర్ కుసుమ కుమారి, తదితరులు పర్యవేక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 14వ తేదీ సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సెలవు దినం కావడంతో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

రేపు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 14వ తేదీ సోమవారం భారతరత్న రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని మెసానికల్ గ్రౌండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు దర్గా సర్కిల్‌లో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంకు పుష్పాలంకరణ అనంతరం అంబేద్కర్ చిత్రపటంతో దర్గా సర్కిల్ నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని, అనంతరం సభా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, ఎస్సీ,ఎస్టీ నాయకులు, సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు విద్యార్థులందరూ పాల్గొనవల్సిందిగా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

పాద రక్షల ఘటనపై టీటీడీ చర్యలు

విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది సస్పెన్షన్

ప్రజాశక్తి - తిరుమల : వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఇద్దరు వ్యక్తులు తెల్లరంగు మెత్తటి గుడ్డతో తయారు చేసిన డిస్పోజబుల్ చెప్పులు ధరించి దర్శనానికి ప్రవేశించిన ఘటనపై టీటీడీ చర్యలు చేపట్టింది. తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంలో విఫలమైన సిబ్బందిని సస్పెండ్ చేసింది. టీటీడీ ఈవో జె.శ్యామల రావు ఆదేశాల మేరకు ఫుట్‌పాత్ హాల్, డౌన్ స్కానింగ్ పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తున్న టీటీడీ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులను సస్పెండ్ చేశారు. అలాగే తమ విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత ఎస్పీఎఫ్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్‌కు ప్రతిపాదన పంపారు. సస్పెండ్ అయిన టీటీడీ సిబ్బంది చక్రపాణి (సీనియర్ అసిస్టెంట్), వాసు (జూనియర్ అసిస్టెంట్). సస్పెండ్ అయిన టీటీడీ భద్రతా సిబ్బంది 5 మంది, డి. బాలకృష్ణ పిఎస్‌జి 0807, వసుమతి, సిడబ్ల్యు పిఎస్‌జి 514067, టి. రాజేష్ కుమార్, ఎడబ్ల్యుపిఒ 512475, కె. వెంకటేష్, పిఎస్‌జి 932, ఎం. బాబు, ఎడబ్ల్యుపిఒ, సస్పెన్షన్‌కు ప్రతిపాదించబడిన ఎస్పీఎఫ్ సిబ్బంది 6 మంది సి. రమణయ్య, ఎఎస్ఐ 1101, నీలబాబు, సిటి 3595, ప్రసన్న, సిటి 3602, సత్యనారాయణ, ఎఎస్ఐ 696, పోలి నాయుడు, సిటి 3516, ఎస్. శ్రీకాంత్‌లు సస్పెండ్ అయ్యారు.

ఆస్తి పన్నుపై 50శాతం వడ్డీ రాయితీ

ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగింపు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ రాయితీ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు పొడిగించిందని నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోలాహలమా...కొట్లాటా..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : టిడిపిలో సంస్థాగత ఎన్నికలకు అధినేత చంద్రబాబునాయుడు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. మే నెల చివరివారంలో కడపలో జరగనున్న మహానాడుకు శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదివారం నుంచి టిడిపి సంస్థాగత ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎంఎల్‌ఎలకు, ఎంపిలకు, ఎంఎల్‌సిలకు బాధ్యతలు అప్పగించారు. గ్రామం, మండలం, నియోజకవర్గాల్లో సంస్థాగత కమిటీలు వేయనున్నారు. క్షేత్రస్థాయిలో ఓటర్లకు చేరువ కావాలన్న ఉద్దేశంతో పార్టీ తొలిసారిగా 60 మంది ఓటర్లకు ఇద్దరు కుటుంబ సాధికార సారథులను నియమించనున్నారు. వీరిలో ఒకరు పురుషుడు, ఒకరు మహిళ ఉండాలని స్పష్టం చేశారు. కడపలో మే 27 నుంచి మూడు రోజుల పాటు మహానాడు జరగనున్న నేపథ్యంలో మే 15 నాటికి అన్ని నియోజకవర్గాల్లో పార్లమెంటరీ, నియోజకవర్గ స్థాయి సంస్థాగత ఎన్నికలు జరపాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంస్థాగత ఎన్నికల పరిశీలకులను ఇప్పటికే నియమించారు. ముఖ్యంగా మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనార్టీలకు ఈ పోస్టింగుల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. శుక్రవారం టిడిపి సంస్థాగత ఎన్నికలకు సంబంధించి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నిర్దేశించిన షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎప్పటినుంచో పార్టీలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తారా? లేక మధ్యలో వలసొచ్చిన శ్రేణులకు అవకాశం ఇస్తారా? అని చర్చ నడుస్తోంది. ఇప్పటికే ఎంఎల్‌ఎలు, ఎంపిల చుట్టూ సీనియర్ కార్యకర్తలు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే కొంతమంది వలస వచ్చిన ఎంఎల్‌ఎలు తాము నమ్మి వచ్చిన వారికి అవకాశం ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ఇదేగనక జరిగితే టిడిపిలో కోలాహలానికి బదులు, కొట్లాటలే చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఓంశ్రీ సాయిరాం వృద్ధాశ్రమంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా మెడనూరు సురేష్ రెడ్డి, శాంతి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, సంస్థ సభ్యులు శ్రీనివాసులు, రాము, కె.ఆర్.ఎం, కుమార్ నాయుడు, శ్రీనివాసులు, కోట వెంకటేశ్వర్లు, మల్లికార్జున, పెంచలయ్య, ముని ప్రసాద్, కృష్ణ రెడ్డి, యశ్వంత్, వాకాటి శ్రీనివాసులు, నాగేంద్ర, నిర్వాహకులు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

ప్రజాశక్తి - తడ : తడ మండలం, బీజేపీ ఓబీసీ మోర్చా తిరుపతి జిల్లా అధ్యక్షుడు గోపి ఆచారి ఆధ్వర్యంలో 198వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, భానుప్రకాష్ రెడ్డి, పెనుబాల చంద్రశేఖర్, వరప్రసాద్, బిడి బాలాజీ, అజయ్ కుమార్, డా శ్రీహరి, ప్రేమ్ కుమార్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం మృతికి నివాళి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బియన్ కండ్రిక మండలం, కటూరుకు చెందిన వైసీపీ నాయకుడు సుబ్రమణ్యం గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్, కె.మణి నాయుడు శనివారం కటూరుకువెళ్లి సుబ్రమణ్యం భౌతిక కాయానికి నివాళులర్పించారు. రాజేష్, మణినాయుడు లతో పాటు నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గురునాధం, గోపాల్ రెడ్డి, రాకేష్, ప్రసాద్ పాల్, కార్యకర్తలు నివాళి అర్పించారు.

ఏటా నష్టాల సాగు..

మామిడి రైతు కష్టం పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా మామిడి రైతు ఏటా నష్టపోవాల్సి వస్తోంది. మామిడి సీజన్ ప్రారంభానికి ముందు మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు, మామిడి రైతులు, రైతు సంఘాల నేతలతో ఉద్యానవన శాఖ సదస్సుల పేరుతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా ఆమేరకు.. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం అవుతుంది. మామిడికి ప్రసిద్ధి చెందిన చిత్తూరు జిల్లా. మామిడి ఉత్పత్తులు నాణ్యతలో ఏమాత్రం తీసిపోనే విధంగా ఎగుమతులకు అనుకూలంగా ఉన్నప్పటికీ గుజ్జు పరిశ్రమల యజమానుల సిండికేట్ ధరలను అదుపు చేస్తూ మామిడి రైతులను నిలువునా ముంచేస్తున్నారంటూ రైతు సంఘాలు, మామిడి రైతులు గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం వీరిని అదుపు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తూ పరోక్షంగా గుజ్జు పరిశ్రమల యజమానులకు అండగా నిలుస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో దాదాపు 75 వేల మంది రైతులు మామిడి పంటపై ప్రధానంగా ఆధారపడి ఉన్నారని, దాదాపు 90వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు ఉండగా అందులో 70 వేల హెక్టార్ల వరకు మామిడి పంట సాగవుతోంది. గత 10 సంవత్సరాల కాలంలో చెరకు, వేరుశనగ రైతులు మామిడిపై అధిక దృష్టి సరించడంతో మామిడి పంట సాగు విస్తీర్ణం పెరిగింది. ఎంజిఎన్ ఆర్ఈజిఎస్ మామిడి విస్తీర్ణానికి దోహదపడింది. సంవత్సరం 10 నుండి 15 శాతం మామిడి పంట సాగు విస్తీర్ణం పెరుగుతోంది. ఆర్‌కెవివై, ఎంఐడిహెచ్ కింద రాష్ట్రంలో అత్యధికంగా జిల్లాకు రూ.20 కోట్లు ఆర్థిక సాయం అందిస్తున్న ప్రభుత్వం మామిడి రైతును ఆదుకునేలా మ్యాంగో బోర్డు ఏర్పాటు, గిట్టుబాటు ధర విషయంలో ముందడుగు వేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో మ్యాంగో బోర్డు ఏర్పాటు పదేపదే చర్చకు వస్తున్నా కేంద్ర బడ్జెట్‌లో మ్యాంగో బోర్డు ఏర్పాటు ఊసే లేదు. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది 50 శాతం మామిడి దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు ఉద్యానవన శాఖ అంచనా వేస్తోంది. దిగుబడి పెరిగిన, దిగుబడి తగ్గిన మామిడి ధరలు స్థిరంగా లేకపోవడంతో రైతులు ఏటా నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గతేడాది 25 శాతానికి మించి మామిడి పంట రానప్పటికీ తోతాపూరి రకం టన్ను రూ.15 వేలకు మించి అమ్ముడుపోలేదు. ఈ ఏడాది పంట దిగుబడి పెరిగే అవకాశం ఉన్న పల్ప్ ఫ్యాక్టరీల్లో 20 శాతానికి మించి పల్ప్ ఎగుమతులకు నోచుకోకుండా ఫ్యాక్టరీలకే పరిమితమైంది. ఈ పరిస్థితుల్లో తోతాపూరి సీజన్ మొదట్లో టన్ను 15,000 నుండి13,000 లోపే అవకాశముందని రైతులు అంచనా వేస్తున్నారు. మామిడి రైతును ఆదుకునేలా ప్రభుత్వం గుజ్జు పరిశ్రమలతో సమావేశం నిర్వహించి ధర నిర్ణయించాలని, గుజ్జు పరిశ్రమల సిండికేట్ అరికట్టాలని, ఇతర రాష్ట్రాల నుండి మామిడి పంట జిల్లాలోకి ప్రవేశించకుండా జిల్లాలోని మామిడికి గిట్టుబాటు ధర కలిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.